# నవభూమి హైదరాబాద్

17 ఆగస్టు,2025 ఆదివారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in




## బిహార్ గ్యాంగ్ అరెస్ట్

### ఖజానా జ్యువెలర్స్ దోపిడీ మిస్టరీకి తెరదించిన పోలీసులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16:** హైదరాబాద్ చందానగర్‌లో జరిగిన ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో సంబంధమున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నాటు తుపాకులు, బులెట్లు, గోల్డ్ ప్లేటెడ్ సిల్వర్ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7గురు నిందితులు ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో వెల్లడించారు. మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం, ఆగస్టు 12న చందానగర్ ఖజానా జ్యువెలరీలో దోపిడీకి పాల్పడిన ముఠాలో ముఖ్య నిందితులు దీపక్, ఆశిష్‌లను పుణెలో పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఈ ఘటనకు సంబంధించి ఏడుగురు నిందితులను గుర్తించగా.. వీరంతా బీహార్‌కు చెందిన సివాన్ గ్యాంగ్, సారక్ గ్యాంగ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ ముఠా ఇరవై రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సుమారు 10 నగల దుకాణాల్లో రెక్కీ నిర్వహించింది. ఖజానాలో వందల కోట్ల రూపాయల ఆభరణాలు ఉన్నట్లు గుర్తించిన గ్యాంగ్ రెక్కీ చేసి రూట్ మ్యాప్ ని కూడా ట్రయల్ వేసుకుంది. హైదరాబాద్ నుంచి బీదర్ వరకు వాహనాల్లో ఆటోల్లో బస్సుల్లో వెళ్లి రెక్కీ పూర్తి చేసింది. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యగా సెల్ ఫోన్లు వాడొద్దని రూల్ పెట్టుకుని మరీ దోపిడీకి పాల్పడింది. చోరీ చేసిన నిమిషాల్లోనే సిటీ దాటారు. దోచుకున్న ఆభరణాలను నాలుగు భాగాలు చేసుకొని ముఠా సభ్యులు తలో దారిన పారిపోయారు. బిహార్లో 5వేల రూపాయల చొప్పున తుపాకుల కొన్న ఈ గ్యాంగ్..దోపిడీ చేసే టైంలో అడ్డం వస్తే కాల్చి వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ అరెస్ట్‌లతో కేసు ఛేదనలో ముందడుగు పడిందని.. మిగిలిన నిందితుల పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.ఆగస్టు 12న చందానగర్‌లో ఖజానా జ్యువెలరీలో భారీగా చోరీ జరిగింది. ఈ దోపిడీలో మొత్తం ఏడుగురు వ్యక్తులు పాల్గొన్నారు. నిందితులు భద్రతా సిబ్బంది తక్కువగా ఉండే ప్రాంతాన్ని ఎంచుకుని బైకులపై వచ్చారు. షాపులోకి చొరబడి స్టాఫ్‌ను తుపాకులతో బెదిరించారు. కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపారు. ఆయన కాలికి గాయమైంది. తర్వాత దుండగులు సీసీ కెమెరాలు ధ్వంసం చేసి స్టాల్స్‌ను విరగొట్టారు. పోలీసుల రాకముందే సుమారు 10 కిలోల వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను చోరీ చేసి అదే బైకులపై పారిపోయారు. నకిలీ నంబర్ ప్లేట్లు ఉన్న బైకులు వినియోగించడం, మొబైల్స్ వాడకుండా ఉండటంతో పోలీసులు వెంటనే గుర్తించలేకపోయారు. 10 ప్రత్యేక పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టి ఇద్దరు ప్రధాన నిందితులను పూణేలో అరెస్ట్ చేశారు. గతంలో ఈ ముఠాలకు కోల్‌కతా, బీహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడిన చరిత్ర ఉంది. హైదరాబాద్‌లో ఇదే తొలి దొంగతనం. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఈ భారీ దోపీడీకి స్కెచ్ వేశారు. ఈ ఘటనతో ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వ్యక్తులను పనిలో చేర్చుకునేటప్పుడు యజమానులు వారి నేపథ్యం పరిశీలించాలని డీసీపీ వినీత్ సూచించారు.

## మరింత అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16:** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## బీటెక్ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు ఇప్పిస్తామని ప్లేట్ ఫిరాయించిన రాజ్ బృందం

- బీటెక్ డ్రిగీకాలేజీలో అడ్మీషన్లు ఇప్పిస్తామని లక్షలో వసూలు చేసుకొని ప్లేట్ ఫిరాయించిన రాజ్ బృందం
- బాచ్‌పల్లిలో సాయి అనురాగ్ కాలనీలో ఐర ఎడ్యుకేషన్ సర్వీస్ పేరుతో ఆఫీస్
- బాచ్‌పల్లి పోలీసులను కలిసి మోసపోయిన బాధితులు: బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు బీహార్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాధిత విద్యార్థులు ఫిర్యాదు

2



## రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16:** భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్లు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

# ఏనుగు జంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పట్నం మహేందర్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16 -** ఇటీవల పిసిసి పునర్వ్యవస్థీకరణలో భాగంగా అందులో చోటు దక్కించుకున్న రంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో జంగారెడ్డి బంజారాహిల్స్‌లోని మహేందర్ రెడ్డిని వాసంలో మొదటిసారి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంగారెడ్డికి మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపగా, పిసిసి ప్రధాన కార్యదర్శిగా జంగారెడ్డి సైతం మహేందర్ రెడ్డికి శాలువ కప్పి, బొకే అందించి, ధన్యవాదాలు తెలిపారు. జిల్లా నుండి పీసీసీలో స్థానం సంపాదించిన పలువురికి సైతం మహేందర్ రెడ్డి అభినందించారు. ఏ పార్టీలో అయినా పనిచేసే వారికి గౌరవం, పదవులు దక్కుతాయని, అందులో నాయకులను ప్రోత్సహించడంలో సీఎం రేవంత్ రెడ్డి మరింత ముందు ఉంటారని ఆయన వ్యాఖ్యానించారు.

# ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న ఏసీపీకి హెచ్ఏఎల్ యూనియన్ సన్మానం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,.ఆగస్టు 16:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్‌రెడ్డి కృషి, సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ ను ప్రకటించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ కోటలో జరిగిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని హెచ్ఏఎల్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కర్కనాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం యూనియన్ నాయకులు ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి జాతీయ స్థాయి గౌరవం అందుకోవడం ఆనందకరమన్నారు. అదే సమయంలో నా బాధ్యతలు మరింత పెరిగాయని తెలిపారు. ఎస్ఐగా ప్రారంభించి ఏసీపీ స్థాయికి వచ్చేవరకు ఎన్నో ప్రాంతాల్లో పనిచేసానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పుడూ వెనుకడుగు వేయలేదన్నారు. ఇకపై ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ యూనియన్ ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీలు డి.వెంకటపతి, నాగార్జున, వెంకటేష్, అబ్దుస్ షకూర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భముగా దేవేందర్ నగర్ పోచమ్మ బస్తి వాస్తవ్యులు రాజు భాయ్ శ్రీ కృష్ణ జన్మాష్టమి ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మహేందర్ రెడ్డి జోగారావు సోమేశ్ నాగేష్ జగదీష్ ఈశ్వర్ శ్రావణ్ హేమంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### బీటెక్ డిగ్రీకాలేజీలో అడ్మిషన్లు ఇప్పిస్తామని లక్షలో వసూలు చేసుకొని

# ప్లేట్ ఫిరాయించిన రాజ్ బృందం







**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** పెద్ద పెద్ద కాలేజీలలో బీటెక్,డిగ్రీ అడ్మిషన్లు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంరడి 50 వేల నుండి 2 లక్షల వరకు వసూలు చేసి ప్లేట్ పిరాయించిన రాజు అనే వ్యక్తి బృందంబాచుపల్లి సాయి అనురాగ్ కాలనీ నందు ఐర ఎడ్యుకేషన్ సర్వీస్ పేరుతో ఆఫీస్ ఓపెన్ చేసి బీటెక్ డిగ్రీ అడ్మిషన్లు ఇప్పిస్తామని చెప్పి విద్యార్థుల డాటా కనెక్ట్ చేసి ఒక్కొక్కరి దగ్గర 50 వేల నుండి రెండు లక్షల వరకు సుమారు 150 మంది తల్లిదండ్రుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేసి సుమారు రెండుకోట్లవరకుటోపిపెట్టిపారిపోయిన వ్యక్తి రాజు దీనిపైన గత నెల 23-07-2025 ఒకసారి బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం 4-8-2025 నాడు రెండోసారి

పిర్యాదు ఇచ్చి ఒత్తిడి చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బాచుపల్లి పోలీస్ లు నెల కావొస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని మోసపోయిన బాధితులలో బౌరంపేట్ వాసి సామల మహేందర్ రెడ్డి

బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి బాధితులతో బాచుపల్లి పోలీస్ స్టేషన్వెళ్లిపోలీస్అధికారులను కలవడం జరిగింది.బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిర్యాదు చేసి సుమారు నెల కావొస్తున్న ఇంతవరకు వాన్ని అరెస్ట్ చేయలేదు రిమాండ్ చేయలేదు రికవరీ చేయలేదు బాధితులే నిందితుడు ఎక్కడ ఉంటాడు లొకేషన్ అడ్రస్ ఫోన్ నెంబర్ కుటుంబ సభ్యుల వివరాలు కూడా అన్ని తీసుకొచ్చి పోలీసులకు సమర్పించడం జరిగింది అయినా కూడా ఇంతవరకు పోలీస్ వారు వాన్ని పట్టుకోలేకపోయారు అడిగితే అరెస్ట్ చేస్తే పైసలు వస్తాయా కూసోని మాట్లాడుదాం అంటున్నా ఎస్సై గారు 20 తారీకు రమ్మనడం జరిగింది పిలిపించి కూర్చోబెట్టి మాట్లాడుదాం




అంటున్న ఎస్సై గారు వాడేమైనా సొక్కమైన పనిచేసిండా ఇలాంటి వారిని వెంటనే పట్టుకొచ్చి రిమాండ్ చేసి జైల్లో వేసి వాని ఆస్తులనుండే రికవరీ చేసి నష్టపోయిన బాధితులకు అందజేయాలని పోలీస్ వారిని కోరడం జరిగింది ఇలాంటి చిల్లర దొంగకొడుకులు మరొకడు చేయకుండా కఠిన శిక్షలు విధించాలని సామాన్యులను ప్రశ్నించాలని ఇప్పటికి నష్టపోయిన వారు వివిధ జిల్లాల వారీగా వికారాబాద్ మెదక్ నర్సాపూర్ జోగిపేట్ హత్నూర జహీరాబాద్ గ్రామీణ ప్రాంతాల సామాన్య రైతులు కష్టపడి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని కార్పొరేట్ విద్యలో అధిక ఫీజులు చెల్లించలేక ఇలాంటి మోసగాళ్ళు వారిని నమ్మి మేము తక్కువకు ఇప్పిస్తాం మీకు నచ్చిన కాలేజీలో అని మోసం చేయడం జరిగింది ఇలాంటి వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని బీజేపీ పార్టీ తరపున కోరడం జరిగిందిమోసపోయిన బాధితులలో సామల మహేందర్రెడ్డి,వీరారెడ్డి, రాందాస్, ప్రభాకర్, జయపాల్,భరత్ గౌడ్, అనంతరెడ్డిలు మరో 150 మంది ఉన్నారు.

# ఖజానా దోపిడీ ముఠాలో ఇద్దరి అరెస్ట్

- 900 గ్రాముల వెండి ఆభరణాల స్వాధీనం
- పరారీలో ఉన్న దొంగల కోసం పోలీసుల గాలింపు
- మాదాపూర్ జోన్ డీసీపీ డాక్టర్ వినీత్ వెల్లడి



**శేరిలింగంపల్లి-ప్రతినిధి నవభూమి, ఆగస్టు 16:** సంచలనాన్ని రేకెత్తించిన చందానగర్ ఖజానా జెవెలరీ దోపిడీ ఘటనలో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. దోపిడీకి పాల్పడిన ఆరుగురి ముఠాలో ఒక్కడు దొరకగా వీరికి సహకరించిన వ్యక్తి కూడా అరెస్ట్ అయ్యాడు. బంగారు పూతతో ఉన్న 10 కిలోల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లగా అందులో 900 గ్రాములను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని డిసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ వినీత్ జి. కేసు వివరాలను వెల్లడించారు.

చందానగర్ లోని ఖజానా జెవెలరీ షోరూంలో 12వ తేదీ ఉదయం ముసుగులు ధరించిన ఆరుగురు దుండగులు షాపులోకి చొరబడి రివాల్వర్లతో బెదిరించి కాల్పులు జరిపారు. సేఫ్ లాకర్ల తాళం చెవులు ఇవ్వలేదనే ఆగ్రహంతో డిప్యూటీ మేనేజర్ సతీష్ కుమార్ పై, సీసీటీవీ కెమెరాలపై కాల్పులు జరిపారు. షోకేస్ లలో బంగారు పూతతో ఉన్న 10 కిలోల వెండి ఆభరణాలను దోచుకుని పారిపోయారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి బందిపోటు దొంగలను పట్టుకోవడానికి 10కి పైగా ప్రత్యేక టీంలను రంగంలోకి దింపారు. ఈ గ్యాంగ్ సభ్యుడైన బీహార్ రాష్ట్రంలోని సరన్ జిల్లాకు చెందిన ఆశిష్ కుమార్ సింగ్ (22)ను పూణేలో అదుపులోకి తీసుకున్నారు. ఆ దొంగ ఇచ్చిన సమాచారంతో జగద్గిరిగుట్టలోని అస్బెస్టాస్ కాలనీలో ఉంటూ దొంగల ముఠాకు సహకరించిన దీపక్ కుమార్ సహ (22)ను అరెస్టు చేశారు.




బీహార్ కు చెందిన ఈ గ్యాంగ్ హైదరాబాదులోని బంగారం, వజ్రాభరణాల దుకాణాలను టార్గెట్ చేసుకుని దోపిడీకి స్కెచ్ వేశారు. వెల్డర్ గా పనిచేస్తున్న తమ ప్రాంతానికే చెందిన దీపక్ సహ ద్వారా అస్బెస్టాస్ కాలనీలో జూలై 31న గదిని అద్దెకు తీసుకుని, రెండు సెకండ్ హ్యాండ్ బైకులను ఏ-వన్ మోటార్స్ లో కొనుక్కున్నారు. తదనంతరం చందానగర్ ప్రాంతంలో పలు బంగారం షాపులపై 20 రోజులపాటు రెక్కీ చేశారు. సెక్యూరిటీ బలహీనంగా ఉండటమే కాకుండా దోచుకున్న తర్వాత సులువుగా తప్పించుకోవడానికి అనుకూలంగా ఉన్న ఖజానా జెవెలరీని ఎంచుకున్నారు.

తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, సమీప పోలీస్ స్టేషనుకు అనుసంధానం అయ్యే ఇంట్రూషన్ అలారం సిస్టమ్ అమర్చుకోవాలని, నిరంతర భద్రతా తనిఖీలు నిర్వహించుకోవాలని బంగారం దుకాణాల యజమానులకు డిసిపి సూచించారు. ఈ దోపిడీ కేసు చేధనలో సైబరాబాద్ సీపీ పర్యవేక్షణలో ఎస్ఓటి, సిసిఎస్, లా అండ్ ఆర్డర్ విభాగాల బృందాలు పాల్గొన్నాయని డిసిపి వినీత్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో క్రైం డిసిపి ఎ.ముత్యం రెడ్డి, ఎస్ఓటి డిసిపి శోభన్ కుమార్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, మియాపూర్ ఎసిపి సిహెచ్.వై.శ్రీనివాస్ కుమార్, చందానగర్ ఇన్స్పెక్టర్ ఎస్.విజయ్, డిఐ భాస్కర్, డిఎస్ఐ ఎం.నరసింహ్మా రెడ్డి, ఎస్ఓటి, క్రైమ్, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన పలువురు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నవోదయ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ భరోసా



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసులు పలు సమస్యలు, అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం సమర్పించారు. శనివారం వివేకానంద నగర్‌లోని ఆయన కార్యాలయంలో గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వాసులు మాట్లాడుతూ...కాలనీలో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన రహదారి పునరుద్ధరణతో పాటు అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిచేయాలని కోరారు. కాలనీ వాసుల అభ్యర్థనపై స్పందించిన గాంధీ మాట్లాడుతూ...త్వరలోనే నవోదయ కాలనీలో పర్యటిస్తానన్నారు. ప్రధాన రహదారిని పునరుద్ధరించే పనులు త్వరితగతిన ప్రారంభిస్తామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రోడ్ల పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. అవసరమైన చోట్ల కొత్త రోడ్లు, యూజీడీ పైప్‌లైన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణానికి దారితీసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటానని గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, శర్మ, సిద్దార్థ, గణేష్, మదన్, లక్ష్మణ్, భార్గవ్, శివశంకర్, వాసుదేవరావు, శ్రీనివాస్, సురేష్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16 :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని అఖిల పక్ష నాయకులు గౌడ సంగం నాయకులతో కలిసి ఆవిష్కరించి, అనంతరం జరిగిన సభలో మాట్లాడిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్ర నాయక్, మహ-బాద్ ఎంపీ పోరిక బలరామ్ నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్, గౌడ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# కృష్ణతత్వం మానవాళికి మార్గదర్శి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- ఇంద్రానగర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్‌లో శ్రీ నందగోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ%ౌ%ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం నేటికీ ప్రేరణగానే నిలుస్తోందన్నారు. ఆయన బోధించిన గీత కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా విజ్ఞాన భాండాగారంగా ఉపయోగపడుతుందన్నారు. జీవితంలో ఎన్ని అవాంతరాలు వచ్చినా సమభావంతో స్వీకరించాలని కోరారు. కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంచుతుందన్నారు. ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగం కావాలన్నారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి శాశ్వత మార్గదర్శకమని, ఈ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి నింపాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు కృష్ణ, గోపికల వేషధారణలో ఆటపాటలతో సందడి చేశారు. వారి సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మధు యాదవ్, కార్యదర్శి రాము యాదవ్, ట్రెజరర్ స్వామి యాదవ్, తిరుపతయ్య యాదవ్, సత్యం యాదవ్, మౌలాలి యాదవ్, శ్రీను యాదవ్, నరసింహ యాదవ్, నాగరాజు యాదవ్, ఈశ్వర్ యాదవ్, గణేష్ యాదవ్, భాస్కర్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, మహిళలు, సంఘ సభ్యులు, స్థానిక వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- శ్రీ గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి





**కాప్రా,ఆగస్టు16,(నవభూమి న్యూస్):** మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు భక్తులు తరలివచ్చారు. ఆలయం నలుమూలలా పూలదండలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని, ఉత్సవాలు భక్తి భావనను పెంచడమే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి వేదికలు అవుతాయన్నారు. యువత ఈ విలువలను కాపాడి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను, ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతాన్ని మారుమ్రోగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాముల యాదవ్, ఎం.బి.కృష్ణ యాదవ్, జెమ్మిగడ్డ గోపి కృష్ణ యాదవ్ సంఘం వ్యవస్థాపక సభ్యులు రమేష్ యాదవ్, తిరుమలయ్యయాదవ్, సలహాదారులు కనుక ప్రసాద్ యాదవ్, పరమేష్ యాదవ్, రాములు యాదవ్, కనకయ్య యాదవ్, అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, నర్సింహులు యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, కార్యనిర్వక కార్యదర్శి వెంకటయ్య యాదవ్, సంయుక్త కార్యదర్శిలు కనకయ్య యాదవ్, అశోక్ యాదవ్ కోశాధికారి శివ శంకర్ కుమార్ యాదవ్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జిల్లాస్థాయి జట్లు

**కొత్తగూడెం ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో శనివారం జరిగిన వాలీబాల్ ఎంపికలలో బాలురు మరియు బాలికల అండర్ 15 ఏళ్ల గ్రూప్ జట్లను ఎంపిక చేశారు. ఈ జట్లు ఈనెల 18 మరియు 19న సరూర్ నగర్ టహైదరాబాద్ ఊలో జరుగు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎంపికల కోసం వెళతారు. అక్కడ ఎంపికలు ముగిసిన పిదప అదే తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టును రాష్ట్రం తరపున దేశస్థాయిలో ఆడుట కొరకు పూణే పంపడం జరుగుతుందని అదేవిధంగా పూణేలో ఇండియా తరుపున ఆడే జట్టును సెలెక్ట్ చేసి చైనాలో జరిగే అండర్ 15 ప్రపంచస్థాయి బాల బాలికల వాలీబాల్ టోర్నమెంట్కు పంపుతామని జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ తెలియజేశారు. శనివారం జరిగిన కిన్నెరసాని జిల్లా స్థాయి జట్ల ఎంపికలలో వ్యాయామ ఉపాధ్యాయులు యనమదల వేణుగోపాల్, కొమరం వెంకటనారాయణ, కవిత, కృష్ణ, సుబ్రమణ్యం శ్రీనివాసరావు, సుజాత, సీత తదితరులు పాల్గొన్నారు భద్రాద్రి కొత్తగూడెం నుండి ఎంపికైన జిల్లా స్థాయి జట్ల వివరాలు.

బాలికలు: 1.ఎస్.నందమ్మ, 2. వర్షిత, 3. మస్రేక, 4. ప్రసన్న, 5. శ్రీలక్ష్మి, 6. లాస్య భారతి, 7. మేఘహర్ష, 8. నందు, స్టాండ్

# ములుగు భీమ్రావు తల్లి లలిత వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములుగు భీమ్రావు మాతృమూర్తి లలిత వార్షిక కార్యక్రమం శనివారం పాపారాయుడు నగర్‌లోని ఆయన నివాసంలో భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ ప్రత్యేకంగా హాజరయ్యారు. శ్రీమతి లలిత ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, పార్టీ తరఫున సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దేశాలు లక్ష్మయ్య, శివా చౌదరి తదితర నాయకులు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి అన్నదానం చేశారు. లలిత స్మృతిని స్ఫూర్తిగా తీసుకుని, సమాజ సేవలో మరింత కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

# అన్నమయ్యపురం ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## ఎస్వీఎస్ కళా నికేతన్ శిష్యుల నృత్యావిష్కరణ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అన్నమయ్యపురం ఆలయంలో భక్తి, ఆనందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గురువు డా. హేమ వనసర్ల శిష్యులు సమర్పించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ సందర్భంగా విద్యార్థులు "గోదా కల్యాణం," "ముద్దుగారె యశోద" వంటి భక్తిరసభరిత కృతులను నృత్యరూపకంగా ఆవిష్కరించారు. అనూష, శ్రీ దర్శిని, మనస్వి, శృతి, వరేణ్య, కీర్తన, ధన్విత, భార్గవి తదితరులు ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ పండితురాలు, గాయకురాలు డా. శోభారాజు విద్యార్థుల ప్రతిభను అభినందించి, వారందరికీ శ్రీకృష్ణుని దీవెనలు లభించాలని ఆశీర్వదించారు. భక్తులు, కళాభిమానులు ఈ నృత్యావిష్కరణలను మెచ్చుకుని, కృష్ణాష్టమి ఉత్సవోత్సాహాన్ని మరింత పెంచారు

# రాజ్ భవన్‌లో ఎట్ హెూమ్ కారక్ర్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి



# యూరోకిడ్స్ బర్కత్‌పురాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ఖైరతాబాద్ ఆగస్టు 16 (నవభూమి ప్రతినిధి)-** యూరోకిడ్స్ బర్కత్‌పురా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా మరియు గర్వంగా జరుపుకుంటున్నప్పుడు దేశభక్తి స్ఫూర్తి తో నిండిపోయింది. ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్తేర్ విద్యావతి మరియు కో-ఆర్డినేటర్ శ్రీమతి రూత్ నిర్మల, మా అంకితభావంతో కూడిన ఉపాధ్యాయుల బృందం శ్రీమతి హేమ లత, శ్రీమతి పింకీ, శ్రీమతి మౌనిక, మిస్ మనీషా, శ్రీమతి సంధ్య, శ్రీమతి అనిత, శ్రీమతి లక్ష్మి, శ్రీమతి మసుయమ్మ మరియు శ్రీమతి వనిత ఈ వేడుకకు హాజరయ్యారు. ప్లేగ్రూప్, నర్సరీ, యూరో జూనియర్ మరియు యూరో సీనియర్ నుండి పిల్లలు మన జాతీయ జెండా రంగులను ధరించి అద్భుత మరియు గర్వాన్ని ప్రదర్శించారు తిరంగను ఆవిష్కరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, ఆ తర్వాత హృదయపూర్వక భావోద్వేగంతో జాతీయ గీతం పాడారు. చిన్నారులు దేశభక్తి నృత్యాలు, పాటలు మరియు ప్రసంగాలలో పాల్గొన్నారు, దేశం పట్ల తమ ప్రేమను అత్యంత ఆహ్లాదకరంగా వ్యక్తం చేశారు. రంగురంగుల వస్తువులు, చేతితో తయారు చేసిన త్రివర్ణ చేతిపనులు మరియు ఉత్సాహభరితమైన అలంకరణలు ఈ కార్యక్రమానికి ఆకర్షణను చేకూర్చాయి. స్వేచ్ఛ విలువ మరియు మన మాతృభూమి పట్ల గౌరవాన్ని అర్థం చేసుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ వేడుక మన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి మాత్రమే కాదు, మన యువ అభ్యాసకులు భారతదేశ గొప్ప సంస్కృతి మరియు వారసత్వంతో అనుసంధానించబడిన అనుభూతిని పొందే ఆనందకరమైన క్షణం కూడా. చిరునవ్వులు, స్వీట్లు మరియు భారతీయుడిగా ఉండటంలో కొత్త గర్వంతో రోజు ముగిసింది.

# హసిత భాష్పాలు పుస్తక ఆవిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16 :** పుస్తక రచయిత శ్రీరామ్ పాలమూరు బిడ్డ కావడం సంతోషం, తెలంగా సమాజం కవులకు స్ఫూర్తి ని ఇచ్చిన గడ్డ నిజమైన ఉద్యమకారులు ఎవరూ నేను ఉద్యమకారుడిని అని చెప్పుకోరు . అందే శ్రీ ఎప్పుడు నేను ఉద్యమకారుడిని అని చెప్పుకోలేదు ఉద్యమకారుడిని అని చెప్పుకున్న వాళ్లకు టీవీ లు,పేపర్లు,వేలకోట్ల ఆస్తులు వచ్చాయి . మేం ఉద్యమకారులం కాదు..గాలి ఎటు వీస్తే అటు వెళ్ళే రాజకీయ నాయకులం గూడ అంజయ్య,అందే శ్రీ,గద్దర్,గోరేటి వెంకన్న లాంటి కవులు తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. అందే శ్రీ,గద్దర్ తెలంగాణ ప్రజల స్వేచ్ఛ ను ఆకాంక్షించారు నేను ఎవరిని శత్రువు గా చూడను..నేను శత్రువు గా చూడాలంటే వారి కి ఆ స్థాయి ఉండాలి 2006 నుంచి ప్రారంభమైన నేను 17 ఏళ్ల లో ముఖ్యమంత్రి అయ్యాను తెలంగాణ ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని వారి అభ్యున్నతి కోసం ఉపయోగిస్తా.. నాకు నచ్చని వారిపైన అధికారాన్ని ఉపయోగించే మూర్ఖణ్ణి కాదు. తెలంగాణ ప్రజలు నాపైన పెద్ద బాధ్యత పెట్టారు నా గెలుపే నా ప్రత్యర్థులకు దుఃఖం నేను సీఎం గా సంతకం పెట్టడం వాళ్ల గుండెలపైన గీత పెట్టినట్లు 109 దేశాల నుంచి వచ్చిన సుందరీమణులతో జయ జయ హే తెలంగాణ పాట పాడించాను..ఇంత కంటే ఇంకా ఏం కావాలి? తెలంగాణ తల్లి ముందు వారిని మోకారిల్లే లా చేశాను భవనాలు ఎవరైనా కడతారు..అద్దాల మేడలు,రంగుల గోడలు అభివృద్ధి కాదు పేదలు ఆత్మగౌరవం తో తలెత్తు కోవడమే అభివృద్ధి.. 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ఆత్మగౌరవం తో బతుకుతున్నారు రేషన్ కార్డు లు,సన్నబియ్యం తో పేదల ఆత్మగౌరవం పెంచాం వ్యక్తిగత ప్రయోజనాల కోసం నా పదవిని వాడను,పేదల కోసమే పని చేస్తా తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా 2047 నాటికి తెలంగాణ ను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే నా లక్ష్యం. ప్రపంచం లో గొప్ప రాష్ట్రం గా తెలంగాణ ను మరుస్తా.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు, మాజీ మేయర్ స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొని, కొర్వి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్‌పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘ ఇంఛార్జి అంబటి శ్రీనివాస్ ముదిరాజ్, పారిశ్రామికవేత్త మర్రి ప్రభాకర్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు ఆకుల నరేందర్, సంఘ సభ్యులు బాలింగ్ రాము ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు కాలకుంట్ల స్వాతి, తులసి, పాలమూరు రాజు, ఈట్టెం సత్యనారాయణ, ఇంద్రనగర్ బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, పిట్ల రాజు, ముత్యాల మురళి, రవి, అశోక్, తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కు అరుదైన ఫొటోను అందచేసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ -నవభూమి:** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉప్పల్, మేడ్చల్,అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్ చార్జీలు మందుముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి ఫొటోను అందచేశారు.మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను,సీఎం రేవంత్ రెడ్డితో కలిశారు.ఈ అరుదైన ఫొటోను సేకరించి ఫ్రేం కట్టించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు అందచేశారు.

## ఉప్పల్‌లో సీసీ రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 58 లక్షలతో సీసీ రోడ్డు,92 లక్షలతో డ్రైనేజీ పనులు శనివారం పరిశీలించారు.ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,ఏఈ రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని అమృత్ రెడ్డి సంఘము ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఓపెన్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగా ఆంజనేయులు ముదిరాజ్,భూసం రఘునాథరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి,బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్,నల్ల రాజిరెడ్డి, స్వర్ణాకర్, అన్నపురెడ్డి చంద్రారెడ్డి,శివ యాదవ్,బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** వ్యవసాయ శాఖ మంత్రివర్యులుతుమ్మలనాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్నియోజకవర్గ కాంగ్రెస్



నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసిన వారిలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ గడ్డమీది భరత్ గౌడ్ ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో మాలలకు జరుగుతున్న అన్యాయం

- **అన్యాయంపై నాగర్ కర్నూల్ ఎంపీని మల్లు రవిని కలిసిన మాల సంఘాల జేఏసీ ప్రతినిధి బృందం**





**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, ఆగష్టు 16:** నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ని కలిసిన "తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ" ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వర్గీకరణ చట్టం ద్వారా మాల అనుబంధ కులాలకు,రోస్టర్ విధానం వల్ల పూర్తి అన్యాయం జరుగుతుందని మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం తెలిపారు . ఎస్సీ లోని గ్రూప్ త్రీ లో చేర్చిన 26 కులాల విద్యార్థులకు నిరుద్యోగులకు,ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని.. ఉద్యోగులకు ప్రమోషన్ రాకుండా పోతున్నాయని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్, గౌరవ అధ్యక్షులు చెరుకు రామచందర్,గ్రేటర్ వైస్ చైర్మన్ డాక్టర్ వీరస్వామి, తాలూకు అనిల్ కలిసి ఎస్సీ లోని గ్రూప్ 3 లో ఉన్న 26 మాల కులాలకు అన్యాయం జరగకుండా చూడాలని ఇట్టి విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించాలని వెంటనే రోస్టర్ విధానాన్ని సవరించాలని చెప్పడం జరిగిందని మాల సంఘాల జేఏసీ వివరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వర్గీకరణ వలన, మాల,26 కులాలకు, విద్యా,ఉద్యోగు రంగంలో జరుగుతున్నటువంటి నష్టం మీద, సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, ముఖ్యమంత్రి అవగాహన రాహిత్యంతో, మేధావులతో, న్యాయ నిపుణులతో, చర్చించకుండా జనాభా లెక్కలు చేయకుండా, ఇప్పటివరకు 59 కులాలలో ఎవరు అభివృద్ధి చెందారు లెక్కలు తీయకుండా, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, తన వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడం కోసం మాల, మాల అనుబంధ కులాలకు, ఐదు శాతం రిజర్వేషన్లు, రోస్టర్ లో అన్యాయం చేసిన విధానాన్ని, ఆయనతో చర్చించడం జరిగిందని వారు వివరించారు. రిజర్వేషన్ల పైన రోస్టర్ పైన, పునర్ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని, చంద్రబాబు నాయుడు, కిషన్ రెడ్డి, వేసిన, ట్రాప్ లో రేవంత్ రెడ్డి కూడా పడ్డాడని. మాల కమ్యూనిటీని రిజర్వేషన్లు దూరం చేయడమే ప్రధాన ఉద్దేశం కనబడుతుందని దీనిపైన మాల మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, గ్రూప్ 1, 15 కులాలకి, గ్రూప్ 2 ఉన్న 17 కులాలకి, గ్రూప్ 3 లో ఉన్న 26 కులాలకి, రిజర్వేషన్లను దూరం చేసే కుట్రగా కనబడుతుంది, వెంటనే ప్రభుత్వం, 58 కులాలకు జరుగుతున్న నష్టం మీద, రిజర్వేషన్ వర్గీకరణ చేసిన తీరు పైన పునర్ సమీక్ష చేసి, రెండు శాతం రిజర్వేషన్లు, 20 రూపు రెండు రోస్టర్ పాయింట్స్ కేటాయించి ఈ కులాలకు న్యాయం చేయాలని లేకపోతే ముఖ్యమంత్రి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్మిస్తామని మల్లు రవి గారితో చెప్పడం జరిగిందని మాల సంఘాల జేఏసీ ప్రతినిధులు వివరించారు .

# మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలి

- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఎమ్మెల్యే కేటిఆర్‌కు మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి విన్నపం**



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగష్టు 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి ఎమ్మెల్యే కె.రామరావు కు మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి బృందం విన్నవించినది.శనివారంనాడు హైదరాబాదు బంజారాహిల్స్ నందినగర్ లోని కేటిఅర్ నివాసం లో కలిసి మూఢనమ్మకాల నిర్మూలన సమితి కన్వీనర్ రమేష్,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ల బృందం వినతిపత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్రంలో రోజు రోజు కు మూఢనమ్మకాల ముసుగులో హత్యలు జరుగుతున్నాయని వివరించడం జరిగింది. రాజ్యసభ పక్ష నేత మల్లి కార్జున్ ఖర్గే జాతీయ స్థాయిలో చట్టం చేయాలని డిమాండ్ చెశారని,కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం, గుజరాత్ బిజెపి ప్రభుత్వాలు చట్టం చేశాయని గుర్తు చేసారు. ఈ నెల 20 నాడు హైదరాబాదు లో నిర్వహించనున్న దభోల్కర్ వర్ధంతి సభకు రావాలని ఆహ్వానించగా కేటిఅర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షుడు అదామ్ రాజు,జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షురాలు స్వారాజ్య లక్ష్మీ, కుల నిర్మూలన సంఘం నాయకులు కృష్ణ చంద్,మానవ వికాస వేదిక నాయకులు భీమయ్య లు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- **ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగష్టు 16:** బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేడుకలు ప్రారంభమయ్యాయి. చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో కోలాటాలు ఆడి సందడి చేయగా, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని యాదవ సంఘం నాయకులు నాగరాజ్, తిరుపతి, మధు, సత్యం, లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివా చౌదరి, కామినేని వాసు, శ్రావణ్ పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్ -నవభూమి:** రామంతపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయి నగర్లో రూ.30 లక్షల వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వెంకట్ సాయి నగర్ ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని, వారికి ఇచ్చిన మాట ప్రకారం పనులను పూర్తి చేశాం. ఇప్పుడు ప్రజలు సంతృప్తిగా ఉన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ సాయి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడి నిరంజన్ గౌడ్,పడిగం నగేష్,తమ్మాలి రవి,బాలరాజ్,నాగరాజ్, మోహన్,భాస్కర్,శంకర్, గిదేష్,చందన్ సింగ్, నిరంజన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రాజు నగర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** శేరిలింగంపల్లి ఏ.ఎస్. రాజు నగర్ కాలనీలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా జరిగాయి. కమిటీ హాల్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఇష్టాలైఫ్ సురేష్ గోమాత ఆధ్వర్యంలో సమాజ శ్రేయస్సు, సాంప్రదాయ పరిరక్షణ దృష్ట్యా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులను ప్రోత్సహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, రాధ, యశోద వేషధారణలో సందడి చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగగా, పిల్లలు ఆటపాటలతో వేదికను కిక్కిరిసిపోయేలా తీశారు. సాంప్రదాయ కళలు, భక్తి గీతాలు, కోలాటాలతో కాలనీవాసులు కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంలో ఏ.ఎస్. రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, స్థానిక నాయకులు, పిల్లలు పాల్గొని, శ్రీకృష్ణుడి బాలలీలను గుర్తుచేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# ఇంద్రా నగర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

■ ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేడుకలు ప్రారంభమయ్యాయి. చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో కోలాటాలు ఆడి సందడి చేయగా, ప్రేక్షకులను విశేషంగా అలరించారు. భక్తిగీతాలు, సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘం నాయకులు నాగరాజ్, తిరుపతి, మధు, సత్యం, లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివా చౌదరి, కామినేని వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

■ పాల్గొన్న మాజీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఘట్కేసర్ యాదవ సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మాష్టమి వేడుకలు, ఉట్ల కార్యక్రమం లో పాల్గొన్న ఘట్కేసర్ మాజీ చైర్పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే కృష్ణాష్టమి పండగకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా కృష్ణాష్టమి పండగ రోజు చాలా ప్రాంతాలలో ఉట్లు ఏర్పాటు చేసి వాటిని కొడుతుంటారు. ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి అని లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారు కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని పిలుస్తారు.శ్రావణ బహుళ అష్టమి రోజున, రోహిణి నక్షత్రంలో కృష్ణుడు జన్మించాడు. ఈ కృష్ణాష్టమి రోజు ఉదయాన్నే నిద్రలేచి అభ్యంగన స్నానం చేయాలి. గుమ్మానికి తోరణాలు, గడపకు పసుపుకుంకుమలు, పూజగదిలో ముగ్గులు అద్ది పూజకు సిద్ధం కావాలి. ఆ బాలకృష్ణుని ఇంటికి ఆహ్వానిస్తూ, ఇంటి బయట నుంచి లోపలివరకు కృష్ణుని పాదాలను ముగ్గుతో వేయాలి.



ఇతర పూజలకు భిన్నంగా కృష్ణాష్టమి పూజను మధ్యాహ్నం 12 గంటలకు ఆరంభించడం ఆనవాయితీ. వీలైతే ఆ సమయానికేపూజసాగేలాచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు రామకృష్ణ యాదవ్ ప్రధాన కార్యదర్శి గాజుల వీరేందర్ యాదవ్ , చిత్తరి యాదవ్ సత్యనారాయణ యాదవ్ , అబ్బసాని ఆంజనేయులు యాదవ్ వర్కింగ్ అధ్యక్షులు లంబ రాములు యాదవ్ పొన్నయ్య యాదవ్ , ఉల్లి ఆంజనేయులు యాదవ్ ఉపాధ్యక్షుడు లంబ శ్రీనివాస్ యాదవ్ మామిండ్ల యాదగిరి యాదవ్ గాజుల లక్ష్మణ్ యాదవ్ , అబ్బసాని రవి యాదవ్ , నుచ్చు మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు లంబ శ్రీనివాస్ యాదవ్ మామిండ్ల యాదగిరి యాదవ్ ,మేకల జగన్ యాదవ్ , బత్తుల నరేష్ యాదవ్ ,మనుక కుమార్ యాదవ్ , మనుక శివ కుమార్ యాదవ్ సభ్యులు దాసరి గణేష్ యాదవ్ , కన్నె శంకర్ యాదవ్ , వేల్పుల కుమార్, బోయిని శ్రీనివాస్ యాదవ్ ,లంబా హరినాథ్ యాదవ్ , అందేలా అందేలా అభిలాష్ యాదవ్ , వేల్పుల కరుణాకర్ యాదవ్ , గోదా లక్ష్మణ్ యాదవ్, శివ యాదవ్ ,లింగం యాదవ్ , నర్సింగ్ యాదవ్ , కిరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న, మాజీప్రధాని అటల్ హారీవాజ్ పేయి వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**మేడ్చల్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మండల సినియర్ నాయకులు ఉదయ్ ఆద్వర్యంలో నిర్వహించిన వాజపేయి వర్ధంతి కార్యక్రమంలో భాగంగా కోర్రేముల నారపల్లి చౌరస్తా వద్దవాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంటెస్టడ్ ఎమ్మెల్యే మాజి ఎంపీపి రాష్ట్రకార్యవర్గసభ్యులుకేఏనుగుసుదర్శన్ రెడ్డి హాజరయ్యారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకూ కట్టుబడిన వ్యక్తి వాజ్ పేయి . తనకు ఎదురైన అన్ని కష్టాలను ఓర్పుతో భరిస్తూ అద్భుతమైన దార్శనికత ప్రదర్శించారు. ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చారు. వాజ్‌బిపేయి దూరదృష్టి కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడింది. పార్లమెంట్ లోపలా వెలుపలా తనదైన ప్రసంగాలతోఅందరినీమంత్రముగ్ధులను చేసేవారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం అని కార్యకర్తలకు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో




మండల కార్యదర్శి రమేష్ నాయుడు, కోర్రముల గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్, నాగరాజు, పోచారం మున్సిపల్ బిజెపి నాయకులు బిక్షపతి గౌడ్, గుండె నరేష్, రావుల శ్రీకాంత్ జానకి రామ్ నవిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్కే యువభారతి ఫౌండేషన్ ఛైర్మెన్ రాము యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16 :** అందులో బాగంగా కృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీశ్రీశ్రీ దుర్గానందపురి స్వామి భారతి మెమోరియల్ ఫౌండర్, శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ్ పీఠాధిపతి, ఇస్కాన్ డిఓటి మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ త్రేతా యుగంలో రాముడు ధర్మ పరిపాలనతో అసత్యం లేకుండా రాజ్య పాలన కొనసాగించాడు.అదే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు యద్భావం తద్భవతి అనే రీతిలో నీవు ధర్మాత్మునిగా ఉంటే ధర్మాత్మునిగా ఉంటా నువ్వు దుర్మార్గునిగా ఉంటే సంహరిస్తా అనే రీతిలో కొనసాగింది. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత వ్యక్తి యొక్క మనో వికాసానికి,జీవన శైలికి ఎంతగానో ఉపయోగపడుతుంది. భగవద్గీత బోధించిన మార్గంలో నడిస్తే అజ్ఞానం తొలగిపోతుంది అని తెలిపారు. కృష్ణునిపై చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి

# ఏసీపీ నరేష్‌రెడ్డికి సన్మానం చేసిన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్‌రెడ్డి జాతీయ స్థాయిలో గౌరవాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ కోటలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ ను స్వీకరించారు. ఈ సత్కారం పురస్కరించుకుని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు శనివారం ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ...ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవడం గర్వకారణం అయినప్పటికీ, అదే సమయంలో నా భాద్యతలు మరింత పెరిగాయన్నారు. ఎస్ఐగా ప్రారంభించి ఏసీపీ స్థాయికి వచ్చిన వరకూ ఎన్నో ప్రాంతాల్లో సేవలందించానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు. ఇకపై ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు, సభ్యులు వై.రవికుమార్, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసి రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ సాయిబాబా నగర్ భగత్ సింగ్ నగర్ లో నూతనంగా వేసినటువంటి సిసి రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు



# పాపయ్యకుంట నాలా పనులను సత్వరమే చేపట్టాలని బిజెపి నాయకుల డిమాండ్

- వర్షపు నీళ్లలో పేపర్ పడవలు వేసి బిజెపి నాయకుల నిరసన ప్రదర్శన
- సమస్య పరిష్కరించకుంటే కాలనీ వాసులతో కలిసి, మున్సిపల్ కార్పొరేషన్‌ను ముట్టడిస్తా: బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట బిజెపి అధ్యక్షులుబిక్షపతియాదవ్ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ టవర్స్ రోడ్డు వరకు బిజెపి నాయకులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016,17 కురిసిన భారీ వర్షాల వలన నిజాంపేట ప్రజలు పడిన ఇబ్బందిని చూసిన తర్వాత అయినా ఇక్కడ పనిచేస్తున్న అధికారుల వైఖరిలో మార్పు రావడంలేదని వర్షంకురుస్తున్న ప్రతిసారి వర్షపు నీరు రోడ్డు మీదికే కాకుండా సమీపంలో ఉన్న అపార్ట్మెంట్ సెల్లార్ లోకి రావడం ద్వారా సంబంధిత అపార్ట్మెంట్ వాసులతో పాటుగా కాలనీవాసులు అనేకఇబ్బందులకుగురిఅవుతున్నారని గతంలో వర్షాలు కురుస్తున్నప్పుడు లింకు చెరువుల ఉండడం ద్వారా ఒక చెరువు నుండి మరొక చెరువుకు వర్షపు నీరు ప్రవహించడానికి పకృతి పరంగా వెళ్లేదని కానీ ప్రస్తుత నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో నాలాలను ఆక్రమించుకొని అక్రమ బిల్డింగులు కట్టడం ద్వారా వర్షం కురిసిన ప్రతిసారి రోడ్లపైకి వర్షపు నీరు వస్తుందని కార్పొరేషన్ లో ప్రజలు కట్టిన దాదాపు 30 నుండి 50 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఎస్ ఎన్ డి పి అసంపూర్తి పనుల వలన ఈ సమస్య ఇంకా పరిష్కారం కాలేదని గత నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి ఈ సమస్యను గాలికి వదిలేయడం ద్వారా ప్రస్తుతం ప్రజలు వర్షం పడిన ప్రతిసారి నరకయాతన అనుభవిస్తున్నారని వెంటనే పెరుగుతున్న జనాభా కనుగుణంగా పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ వరకి నాలా పనులను చేపట్టి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు చేపట్టాలని లేదంటే సంబంధిత కాలనీవాసులు అందర్నీ కలుపుకొని మున్సిపల్ కార్పొరేషన్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ విషయాన్ని తెలుసుకొని ఫీల్డ్ పర్యటనకు వచ్చిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారి సుకృత రెడ్డి మాట్లాడుతూ సమస్య శాశ్వత పరిష్కారం కొరకు చూస్తున్నామని సమస్య తీవ్రతను కమిషనర్ గారికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పనులు జరిగేటట్టు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ఓబీసీ మోర్చా కార్యదర్శి రవి యాదవ్, నిజాంపేట కార్యదర్శి సతీష్ కృష్ణ, నరసింహారెడ్డి,సురేష్, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్ కుమార్, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ ఈశ్వరరావు నాయకులు యాదయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు









# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు





**కుత్బుల్లాపూర్- ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ జేఎన్ఎన్ యుఆర్ఎం వాసులు సాల్మన్ రాజ్ ఆద్వర్యంలో 200 మంది బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వంలక్ష్యమనిఅన్నారు. ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంత్ రెడ్డి అన్నారు.అనంతరం 60 గజాలు, లక్ష్మీ నగర్ లో ప్లాట్ నెం.46 నుండి ప్లాట్ నెం. 584 వరకు ఇందిరమ్మ కాలనీ లోని 81 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సీసీ రోడ్స్ పూర్తిగా దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. 84 - బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది ఉందని కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి బోరు వేల్ ను ప్రారంభించారు. .ఈకార్యక్రమంలో నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజ శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీవాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



మేడ్చల్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి) ఘట్కేసర్ మండల సినియర్ నాయకులు ఉదయ్ ఆద్వర్యంలో నిర్వహించిన వాజపేయి వర్ధంతి కార్యక్రమంలో భాగంగా కోర్రేముల నారపల్లి చౌరస్తా వద్దవాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మాజి ఎంపిపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు కే ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకూ కట్టుబడిన వ్యక్తి వాజ్ పేయి . తనకు ఎదురైన అన్ని కష్టాలను ఓర్పుతో భరిస్తూ అద్భుతమైన దార్శనికత ప్రదర్శించారు. ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చారు.వాజ్‌పేయి దూరదృష్టి కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడింది. పార్లమెంట్ లోపలా వెలుపలా తనదైన ప్రసంగాలతో అందరినీ మంత్ర ముగ్ధులను చేసేవారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం అని కార్యకర్తలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్ నాయుడు, కోర్రముల గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్, నాగరాజు, పోచారం మున్సిపల్ బిజెపి నాయకులు బిక్షపతి గౌడ్, గుండె నరేష్, రావుల శ్రీకాంత్ జానకి రామ్ నవిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో ఉద్యమిస్తాం: యుఎస్ఎఫ్ఐ



కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో తిప్పికొడతామని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ ఒక పత్రిక ప్రకటన ధార తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ చేసే దిశగా ముందుకు సాగుతున్నాయని కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా పనిచేస్తూ పూర్తి స్థాయిలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని, ఈనాడు పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలు ఉన్నాయని అన్నారు. ఈనాడు ప్రభుత్వ విద్య వ్యవస్థలను ప్రోత్సహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలే కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నేలమట్టం చేసే విధంగా ఈనాడు కేంద్ర ప్రభుత్వ తీరును పూర్తిస్థాయిలో యుఎస్ఎఫ్ఐ గా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒకపక్క ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులు రోజున పడుతుంటే రాష్ట్రప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది. మరి ఈనాడు ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులు ఈ స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ పైననే ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ పై ఆధారపడి ఉంది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ తీరును మార్చుకొని పూర్తి స్థాయిలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రోత్సహిస్తూ పేద మధ్య తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉచిత నిర్బంధ విద్యను అందించాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు.

## నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పలో బస్తీ దవాఖానాలో

# డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- సిఐటియు నాయకుల డిమాండ్
- బస్తీ దవాఖానా ముందు సిఐటియు నాయకుల నిరసన ప్రదర్శన






కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప బస్తీ దవాఖాన లో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలనిసిఐటియుఆధ్వర్యంలో స్థానిక ప్రజల తోటి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.2023 రాజీవ్ గృహకల్ప లో బస్తీ దవాఖాన నిర్మించారు, బస్తీ దవాఖాన ఉద్దేశమే బస్తీలో ఉన్న పేద,మధ్య తరగతి ప్రజలకు మాన్యమైన వైద్యం ఇవ్వడం కోసం బస్తీ దవాఖాన పెట్టారు కానీ రాజీవ్ గృహకల్ప లో ఉన్న బస్తీ దవాఖానలో ఇప్పటివరకు పేద మధ్య తరగతి ప్రజలకు డాక్టర్,స్టాఫ్ నర్స్ లను కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వర్షాకాలం ప్రారంభం అయినంక తర్వాత సీజన్ వ్యాధులు వస్తున్నాయి చూపిచ్చుకుందాము అంటే బస్తీ దవాఖానలో డాక్టర్, స్టాఫ్ నర్స్ కూడా లేరు, టాబ్లెట్స్ అయినా ఉంటే ఇస్తారేమో అని బస్తీ దవాఖానకు వెళితే ఏ రోగానికి కూడా టాబ్లెట్స్ లేకపోవడం దుర్మార్గం.. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని బస్తి దవాఖానలు నిర్మించడం జరిగింది అది ప్రజలకు మాత్రం వైద్యం మాత్రం అందట్లేదు ఇది అధికారుల నిర్లక్ష్యంగా భావిస్తున్నాం.. బస్తి దవాఖానాలో అన్ని రకాల టాబ్లెట్స్ ఉండేటట్టు ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ ను నియమించాలని సిఐటియు, కాలనీలో నివసించే ప్రజలు విజ్ఞప్తిస్తున్నారు. రాజీవ్ గృహకల్పలో ఉన్న బస్తీ దవాఖానలో మెరుగైన వైద్యం కోసం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ భర్తీ చేయాలని, ప్రజలు సీజన్ వ్యాధులతో వస్తే వైద్యం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మనవి చేస్తున్నాం.. లేనిపక్షంలో ఈ విధంగానే రాజీవ్ గృహకల్ప లో ఉన్న బస్తీ దవాఖాన ఖాళీగా ఉన్న డాక్టర్ స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాథోడ్ సంతోష్ ఎన్.బాలవీర్,ఎం.శంకర్, వీరన్న, బాలాజీ, శివ,నరేష్,సత్యనారాయణ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు అనుబంధం సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా నాయి కోటి





కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి) ప్రగతి నగర్ టు జేఎన్టీయూ ఆటో కార్మికుల యూనియన్ సిఐటియు అనుబంధం సంఘం ఎన్నికలు ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో ఈరోజు నిర్వహించడంజరిగింది.కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు, ప్రగతి నగర్ మాడవ డివిజన్ కార్పొరేటర్ వెంకట్రామయ్య, సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి శంకర్, సిఐటియు జిల్లా నాయకులు చంద్రశేఖర్,బాలవెంకటేశ్వరరావు,శంకర్రావు రాథోడ్ సంతోష్,ఎం.శంకర్, ఎన్నికల్లో పాల్గొన్నారు.ఆటో యూనియన్ ఎన్నికల్లో మాట్లాడుతూ. రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికుల రోజు రోజుకు దుర్భరంగా వారి బతుకులు మారుతున్నాయని అని అన్నారు, రవాణా రంగంలో ఆటో కార్మికులను ప్రభుత్వంఆదుకోలేకపోగా మునిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించి కార్మికుల ఉపాధిని దెబ్బతీసేయని ఆటో కార్మికుల కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారని ఇంటి అద్దెలు, ఆటో ఫైనాన్స్, చెల్లించలేక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు కూడా గురవుతున్నారని అన్నారు, అధిక ధరలు, ట్రాఫిక్ చలాన్లు విపరీతంగా పెరిగిపోయాయని వాపెయ్యారు, 2019లో మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకొచ్చి వాహనాల డ్రైవర్లపై మోయలేని భారం కేంద్ర బిజెపి ప్రభుత్వంమోపిందని తెలిపారు,1988-1989 మోటార్ వాహనాల చట్టం తెచ్చారు. దీనిలో కొన్ని విధి విధానాలు రూపొందించారు. ఈ చట్టంలోని కొన్ని అంశాలు. .వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్. ఇన్సూరెన్స్. లైసెన్స్. నియమ నిబంధనల అమలు నిబంధనలు పాటించని వాటిపై జరిమానాలు విధించడం ఇందులో కీలకమైన అంశాలు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చింది, 1961 లో మోటార్ వెహికల్ యాక్ట్ కు సవరణ చేసి 2019 జూలై 31న కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో మెజార్టీ సభ్యుల ఆమోదంతో కొత్త బిల్లుకు స్వీకారం చుట్టుంది.ఈ కొత్త చట్టం ద్వారా.మెరుగైనరవాణాసదుపాయాలు, ప్రజా రవాణా వ్యవస్థ, రోడ్డు భద్రత, ఆటోమేషన్ ఆన్లైన్ సేవలు మెరుగుపడుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. అమలయితే మాత్రం మోటార్ వాహనాల వర్కర్స్, డ్రైవర్స్ తో పాటు సామాన్య ప్రజలపై కూడా విపరీతమైన భారాలు పడతాయి. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అనేక రకాలైన వస్తువు సేవల ధరలు విపరీతంగా పెరుగుతాయి అని ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇస్తానన్న 15వేల రూపాయలు హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు, ఆటో కార్మికుల ఎన్నికల్లో మొత్తం ఓట్లు 102, ఓట్లు పోలింగ్ అయినాయి 101 ఓట్లు సిఐటియు అనుబంధ సంఘంలో ఆటో యూనియన్ కార్మికులు ఇద్దరూ పోటీ చేశారు, నాయకోటి నరసింహ, లావుడియా బాబు నాయక్ ఇద్దరు పోటీ పడగా నాయికోటి నరసింహ అధ్యక్షుడిగా గెలుపొందారు, రెండవ స్థానంలో ఉపాధ్యక్షుడిగా లావుడియా బాబు నాయక్ ఎన్నిక అయ్యారు, ఆటో యూనియన్ కార్మిక సంఘానికి నూతన గౌరవ అధ్యక్షులుగా రాథోడ్ సంతోష్ నియమితులయ్యారు, ఈ నిర్వహణలో ఆటో స్టాండ్ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, ప్రభుదాస్, సింగోటి, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు జమీన్, మహేష్ రెడ్డి, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అర్ధరాత్రి కుంభవృష్టి: పొంగిన వాగులు

జూలురుపాడు, ఆగస్ట్ 16 (నవభూమి ప్రతినిధి) శనివారం తెలతెలవారుతూనే మండల పరిధిలోని అనేక వాగులు వంకలు పొంగిపొర్లి జనజీవనం అస్తవ్యస్తమైంది.శుక్రవారం అర్ధ రాత్రి కురిసిన కుంభ వృష్టితో అలుగువాగు, తుమ్మలవాగు,పెద్దవాగు ఎదళ్లవాగు,ఎర్ర చెరువు పోసి కాకర్ల అనంతారం, గుండ్ల రేవు అన్నారుపాడు, జూలురుపాడు జడల చింత, బేతాళ పాడు పడమట నర్సాపురం, మాచినపేట వాగొడ్డు తండా ల మధ్య రాక పోకలు బంద్ అయ్యాయి.అనంతరం కొద్దిసేపటి తర్వాత రాక పోకలు పునరుద్ధరణ అయ్యాయి.పోటెత్తిన వాగుల వద్ద మండల అధికార యంత్రాంగం తెల్లవారుజామునుంచే ముందుస్తు చర్యలు తీసుకున్నది. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి,సిబ్బందితో స్వయంగా పర్యవేక్షించారు. ఎంపీడీవో తాళ్లూరి రవి ఆధ్వర్యంలో ఎంపీఓ తులసీరామ్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీల కార్యదర్శులను అప్రమత్తం చేశారు. వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు ఎవరు వాగును దాటే ప్రయత్నం చేయవద్దని, ఇంకా రెండు రోజులు భద్రాద్రి జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉందని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు నీటి వనరుల చెంతకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

## పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి,నాయకులు



**మేడ్చల్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** పిసిసి చిఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జలు జంగయ్య యాదవ్, పరమేష్ రెడ్డి గార్లతో పాటు కొంపల్లి మునిసిపల్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ నాయకులు భరత్ గౌడ్ ఉన్నారు

## అనాది ఆశ్రమానికి రు.5వేల రూపాయల ఆర్థిక సహాయం





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** అనాధ ఆశ్రమానికి చేయూతహార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మూడే రవి నాయక్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ ఆదర్శ చిల్డ్రన్ ఆశ్రమంలో తన పుట్టినరోజు వేడుకలు పిల్లల మధ్య జరుపుకుని ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తూరు. 5000/- ఆర్థిక సాయం అందించారు. ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నారు.

## ప్రేమాయణం నేపథ్యం ఉందా..? కుటుంబ కలహాలే కారణమా..?, చున్నీతో ఉరేసుకుని యువకుని మృతి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** బాలానగర్‌లో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. వివరాల ప్రకారం గౌతమ్ నగర్, అక్షయ ఎన్‌క్లేవ్‌లోని ప్లాట్ నం.61, ఇంటి నం.2-191/4లో నివసిస్తున్న సూరజ్ కుమార్ (19) శనివారం రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో ఇంట్లో చున్నీతో ఉరేసుకుని మృతి చెందాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే కాపాడేందుకు ప్రయత్నించినా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. కాగా ఈ ఘటన వెనుక కారణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేమాయణం నేపథ్యంలో నిరాశకు గురై అతడు ఆత్మహత్య చేసుకున్నాడా? లేక కుటుంబంలో కలహాలు, ఒత్తిడులు అతడిని ఈ దారుణంలోకి నెట్టాయా ? అన్నదానిపై స్థానికులు చర్చించుకుంటున్నారు. సూరజ్ కుమార్ తండ్రి సంతోష్ రామ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి అకాల మరణం కుటుంబంలో, కాలనీలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

# మదర్ తెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్

# నూతన కమిటీ అధ్యక్షులుగా, కొలను శ్రీనివాస్ రెడ్డి

### ■ నూతన కమిటి నియామకం

**మేడ్చల్- ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప మదర్ తెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఆ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్.రెడ్డిఆధ్వర్యంలోఎన్నుకున్నారు. కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పోచారం ప్రభాకర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీగా మన్నెపల్లి నర్సింగరావు, అధ్యక్షుడిగా సలాది శివ, ఉపాధ్యక్షుడిగా ఎం మూర్తి, జనరల్ సెక్రెటరీగా వై దాలినాయుడు, పితాని శ్రీనివాసరావు, కోశాధికారులుగా ఏ శ్రీనివాసరావు, అద్దంకి పి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా ఏ నాగభూషణం, పాల శ్రీనివాసరావు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా పి బుజ్జిలు నియమితులయ్యారు. ఏడాది కాలం పాటు కొనసాగే ఈ కమిటీ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు అండగా నిలబడేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారికి సూచించారు. మదర్ తెరిసా అంటే మానవత్వానికి ప్రతీక అని, సమాజంలో మానవత్వం



పరిమళించే విధంగా కమిటీ స్ఫూర్తిదాయక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రత్యేక ఆ మాతృమూర్తి జయంతి రోజైనా ఆగస్టు 26న మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆరోగ్య ప్రయోజనం చేకూరుస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అలాగే ఈ ఏడాది కూడా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులకు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### ■ ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**మేడ్చల్- ఆగష్టు 16:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలోని ఇస్కాన్ దేవాలయం నందు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా భక్తులతో సందడి నెలకొంది. హిందూ సాంప్రదాయంలో శ్రీకృష్ణుడి అవతారం ఎంతో ప్రత్యేకమైనది . శ్రీమహావిష్ణువు అవతారాలలో ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం, పరమాత్ముడు బహుళ పక్షాష్టమి తిథి రోజున రోహిణి నక్షత్రం లో జన్మించారు ఆ రోజుని శ్రీ కృష్ణాష్టమి,జన్మాష్టమి, అని పిలుచుకుంటారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భక్తి శ్రద్ధలతో స్వామివారి కి పూలు పళ్ళు పంచభక్ష పరమాన్నాలు సమర్పించుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల్ని చిన్ని కృష్ణుడి వేషధారణలో అలంకరించి దేవాలయంలో కలియ తిరుగుతూ సందడి చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులు సంకీర్తనలతో కోలాటలు ఉట్టి కొట్టడాలు స్వామివారి కి అలంకరణలు నైవేద్యాలు చేసుకుంటూ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

**మాజీ ఎంపీపీ ప్రత్యేక పూజలు-** ఇస్కాన్ టెంపుల్ లో మాజీ ఎంపీపీ రజిత డబిల్పూర్ మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పాపయ్య యాదవ్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో శనివారం నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ హాజరయ్యారు.పాపయ్య యాదవ్ నగర్‌లో గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో, చెరుకుపల్లి కాలనీలో వంశీ కృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుని ఆశీస్సులు అందరికీ లభించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న పిల్లలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈరోజు మల్లన్న స్వామి దేవాలయంలో పరుష శ్రీనివాస్ యాదవ్ మరియు పరుష సత్యనారాయణ యాదవ్ దంపతులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పూజ నిర్వహించడం జరిగింది అందులో కమిటీమెంబర్స్నాండు, మల్లేష్, బాల్రాజ్, బాల మల్లేష్, గోపాల్, అశోక్,సాయి పాల్గొనడం జరిగిందిశ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి చెరుకుపల్లి కాలనీ లో శ్రీ వంశీ కృష్ణ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.ఈరోజు శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ కుటుంబ సభ్యులు.శ్రీ కృష్ణుడి ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని, ఈ కృష్ణాష్టమి ప్రజలందరి జీవితాలలో ఆనందం చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మీకు మీ కుటుంబ సభ్యులకు అందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు.













# ఎంపీ వద్దిరాజు మహబూబాబాద్ కురవి గేట్ వద్ద సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16 :** సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ తాడిత,పీడిత బహుజనుల పక్షాన నిలబడి వారి న్యాయమైన హక్కుల సాధనకు పోరాడిన యోధుడు అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.మన తెలంగాణ గడ్డ ఖిలాషాపురంలో జన్మించిన పాపన్న గౌడ్ పెత్తందార్ల దౌర్జన్యాలు ,అణచివేతలకు వ్యతిరేకంగా సమన్యాయం, సమానత్వం కోసం పోరాడిన ధీశాలి అని ఎంపీ రవిచంద్ర చెప్పారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి గేట్ వద్ద నెలకొల్పిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎంపీ రవిచంద్ర లోకసభ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్,మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తాను పుట్టిన గడ్డ, బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన సామాజిక విప్లవకారుడు పాపన్న గౌడ్ స్ఫూర్తితో రాజ్యాధికారమే లక్ష్యంగా, ధ్యేయంగా ముందుకు సాగుదామన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిలో నోటికొచ్చిన హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బహుజనుల ఓట్లు వేయించుకున్నారన్నారు.వృద్ధాప్య పింఛన్లను 2,000 నుంచి 4,000 రూపాయలకు,వైన్స్,బార్లలలో గౌడన్నలకు ఉన్న 15% రిజర్వేషన్లను 25% పెంచుతామని కాంగ్రెస్ నాయకులు హామీనివ్వడాన్ని గుర్తు చేశారు.ఈవిధంగా చెప్పుకుంటూపోతే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అలవికాని వాగ్దానాలెన్నో చేసిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీసీలు,మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందిగా కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లోనే తీర్మానించి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ప్రస్తావించారు.తమ బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా బడుగు జీవులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పక్షపాత పార్టీ అన్నారు.తమిళనాడులో మాదిరిగా బీసీ రిజర్వేషన్లను పెంచుతూ పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పొందుపర్చిన తర్వాతే అవి అమలవుతాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈ వాస్తవం తెలిసి కూడా కాంగ్రెస్ నాయకులు బీసీల ఓట్ల కోసం కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీనిచ్చి, ఇప్పుడు మోసపు మాటలు చెబుతున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.సర్వాయి పాపన్న వారసత్వం పుణికిపుచ్చుకున్న గౌడన్నలు ఇతర బీసీ కులాలు, ఎస్సీ, ఎస్టీలు,మైనారిటీలను కలుపుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేసేందుకు ఇదే సరైన సమయమన్నారు.పాపన్న గౌడ్ పోరాట పటిమ,"అదొక్కటే ముగింపు" అని తన ఆత్మకథలో బహుజనులకు దిశానిర్దేశనం చేసిన పుంజాల శివశంకర్ లను స్ఫూర్తిగా తీసుకుని మనమందరం రాజ్యాధికారమే శ్వాసగా, లక్ష్యంగా, ధ్యేయంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు బహుజనులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు జేరిపోతుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను ప్రదానం చేశారు.వేలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి విజయసారథి, ఏం.వీ.రమణ,ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం,ఆకుతోట ఆదినారాయణ,పల్లె లక్ష్మణ్ రావు గౌడ్,జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,బొమ్మగాని ప్రభాకర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.





# ఎడ్యుకేషనల్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రామ్

**హైదరాబాద్ 16 ఆగస్టు నవభూమి-** ఒక్ వుడ్ స్కూల్‌లో ఎడ్యుకేషనల్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రామ్ ఒక్ వుడ్ స్కూల్‌లో నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రామ్ ఉపాధ్యాయులు సిబ్బందికి ఎంతో విలువైనదిగా, ప్రేరణాత్మకంగాను నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు సబ్జెక్ట్‌లకు సంబంధించిన సవాళ్లను స్వేచ్ఛగా చర్చించుకోవడంతో పాటు, పిల్లల సమగ్ర అభివృద











# మైనర్ బాలికపై లైంగిక దాడి ?

- పీజీ హాస్టల్ పై బాధితురాలి బంధువుల దాడి
- నిర్వాహకుడిని చితకబాదిన మహిళలు
- పోక్సో కేసు పెట్టిన మాదాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 16:** మైనర్ బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన పీజీ హాస్టల్ నిర్వాహకుడిని చితకబాదారు. బాధితురాలి బంధువులు హాస్టల్ పై దాడి చేసి పూల కుండీలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. షేక్ పేట ప్రాంతంలోని హైదర్షాగూడకు చెందిన మైనర్ బాలిక నీట్ కోచింగ్ కోసం అయ్యప్ప సొసైటీలోని ఎన్పీపీ పీజీ హాస్టల్లో గత నెలలో చేరింది. కాగా హాస్టల్ నిర్వాహకుడు సత్య ప్రకాష్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఇటీవల తల్లిదండ్రులకు తెలియచేసింది. శనివారం మధ్యాహ్నం హాస్టల్ వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రావడంతో ఎస్ఐ, సిబ్బంది వెళ్లి పరిశీలించారు. మైనర్ బాలికపై సత్య ప్రకాష్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కోపోద్రిక్తులైన కొంతమంది మహిళలు ఆటో ట్రాలీలో వచ్చి హాస్టల్ పై దాడికి పాల్పడి అతన్ని కొట్టారు. బాలికకు సంబంధించిన కొంతమంది హాస్టల్ పై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారని ఇన్స్పెక్టర్ తెలిపారు. గాయాల పాలైన సత్య ప్రకాష్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపించామని, అతను ఫిర్యాదు చేస్తే దరఖాస్తును





స్వీకరిస్తామని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. బాధితురాలు మైనర్ కావడంతో సత్య ప్రకాష్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపారు.